## క్లుప్తంగా

### రంగనాథన్‌కు నివాళి



**తిరువూరు:** గ్రంథాలయోద్యమ ప్రముఖుల్లో ఒకరైన ఎస్ఆర్ రంగనాథన్ జయంతి కార్యక్రమం తిరువూరు, గంపలగూడెం మండలం పెనుగొలను శాఖా గ్రంథాలయాల్లో మంగళవారం జరిగింది. తిరువూరు గ్రేడ్-1 శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ పద్మావతి, పాఠకులు రంగనాథన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. పెనుగొలను గ్రంథాలయంలో లైబ్రేరియన్ శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు రంగనాథన్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రంథాలయ శాస్త్ర ప్రాధాన్యతను వక్తలు వివరించారు.

### జోనల్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు జెడ్పీ విద్యార్థి ఎంపిక



**మూలపాడు(ఇబ్రహీంపట్నం):** జోనల్ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు మూలపాడు జెడ్పీ పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి పి.సుధీర్ ఎంపికయ్యాడని పాఠశాల హెచ్ఎం డేవిడ్ రాక్‌ఫెల్లర్ తెలిపారు. పాఠశాలలో జోనల్ స్థాయికి ఎంపికైన సుధీర్‌ను మంగళవారం అభినందించారు. ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 11న విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జోనల్ స్థాయి పోటీకి ఎంపికయ్యాడని హెచ్ఎం పేర్కొన్నారు. విద్యార్థి సుధీర్‌ను హెచ్ఎంతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు వహీదా బేగం, సీహెచ్ శ్రీనివాసరావు, పేరెంట్స్ కమిటీ సభ్యులు అభినందించారు.

### తిరంగా ర్యాలీ



**గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్‌షాపులో మంగళవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. వ్యాగన్ వర్క్‌షాపు చీఫ్ మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన బైక్ ర్యాలీలో సుమారు 300 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. వాహనాలకు త్రివర్ణ పతాకాలు కట్టుకుని దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, పోటీలు నిర్వహించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. డబ్ల్యూపీఓ అనురుధ్, డెప్యూటీ సీఎంఈ నాయక్, వివిధ యూనియన్ల నాయకులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

### యోగాలో విద్యార్థుల సత్తా



**ఆగిరిపల్లి:** తోటపల్లి హీల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఏలూరులోని ప్రేమాలయం వృద్ధాశ్రమంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసన పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు సాధించారని హీల్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని వై.లతా చౌదరి తెలిపారు. హీల్ సంస్థ సీఈఓ కూరపాటి అజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ మిక్కిలినేని హరీష్, యోగా కోచ్ గోపి విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు.

### సైబర్ నేరాలపై అప్రమత్తం



**చాట్రాయి:** సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నూజివీడు సీఐ కె రామకృష్ణ సూచించారు. మంగళవారం చాట్రాయి వికాస్ కాలేజీలో సైబర్ నేరాల నిర్మూలనపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన మనిషి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, బాల్య వివాహాలు చేయకూడదని సూచించారు. ఎస్ఐ డి. రామకృష్ణ, కాలేజీ ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### హనుమాన్ చాలీసా పారాయణం

**తిరువూరు:** స్థానిక జగన్నాథపురం కాలనీలోని పాటిమీద దాసాంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం హనుమాన్ చాలీసా 108 సార్లు పారాయణం చేశారు. ఆలయ అర్చకులు మరింగంటి పార్థసారథాచార్యులు, స్థానాచార్యులు విఠల్ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పఠించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త వెల్లంకి సురేంద్రబాబు పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం

- కూటమి ప్రభుత్వంపై స్వామిదాసు విమర్శ
- తిరువూరు మండలం జీకొత్తూరులో బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ



జీకొత్తూరులో క్యూఆర్‌కోడ్ ఆవిష్కరిస్తున్న స్వామిదాసు, నాయకులు

**తిరువూరురూరల్:** తొలి ఏడాది కూటమి పాలనలో అభివృద్ధి జరగకపోగా వేల కోట్ల అప్పులు మాత్రం మిగిలాయని, ప్రజలకిచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కిందని వైఎస్సార్ సీపీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు విమర్శించారు. తిరువూరు మండలం జీకొత్తూరు, గానుగపాడు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. స్వామిదాసు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల అమలులో విఫలమైన కూటమి ప్రభుత్వం మిగిలిన 143 హామీలను గురించి పూర్తిగా మరచిపోయారని, ఎన్నికల సమయంలో కూటమి నేతలు ఇంటింటికీ తిరిగి ఇచ్చిన బాండ్లు చిత్తు కాగితాలుగా మిగిలాయని ధ్వజమెత్తారు. నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి తదితర పథకాలు అమలు చేయకుండా వాయిదాలు వేస్తున్నారని, ప్రజలు ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నించే రోజు వస్తుందన్నారు. కూటమి మోసాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ తిరువూరు మండల అధ్యక్షుడు తాళ్లూరి నవీన్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి, పార్టీ నాయకులు సీతారామయ్య, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అల్‌బెండాజోల్‌తో నులి పురుగుల నివారణ



నూజివీడులో మాత్రలు వేస్తున్న డెప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీనారాయణ



చౌటపల్లిలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందు వేస్తున్న ఆరోగ్య సిబ్బంది



తిరువూరులో ఆల్‌బెండజోల్ మందు వేస్తున్న వైద్యాధికారి

**నూజివీడు:** నులిపురుగుల నివారణ మాత్రలను వేసుకోవడం ద్వారా పిల్లల్లో రక్తహీనత లేకుండా చేయవచ్చని నూజివీడు డెప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఆర్. లక్ష్మీనారాయణ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా పట్టణంలోని ఎస్ఆర్ఆర్ హైస్కూల్‌లో, జెడ్పీ బాలికల హైస్కూల్ ప్లస్, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం విద్యార్థులకు, పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలను వేశారు. కోనేరుపేట యూపీహెచ్‌సీ వైద్యురాలు సాయిసుధ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. గొల్లపల్లి పీహెచ్‌సీ పరిధిలోని గొల్లపల్లి హైస్కూల్‌లో నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని డాక్టర్ ఆర్. లక్ష్మీనారాయణ ప్రారంభించి మాట్లాడారు.

**నులిపురుగుల నివారణ మందు పంపిణీ**

**మైలవరం:** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మైలవరంలోని పాఠశాలల్లో నులి పురుగుల నివారణ మందును ఆశా వర్కర్స్ మంగళవారం పంపిణీ చేశారు. చంద్రాల వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది పాఠశాలల విద్యార్థులు, అంగన్‌వాడీ చిన్నారులకు నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ టాబ్లెట్లను పంపిణీ చేశారు. వైద్యాధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

**తిరువూరురూరల్:** చౌటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని పాఠశాలల్లో మంగళవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. 30 పాఠశాలలు, 26 అంగన్‌వాడీ కేంద్రాల్లో 2,269 మంది పిల్లలకు ఈ మాత్రలను పంపిణీ చేశామని పీహెచ్‌సీ వైద్యాధికారి కనకదుర్గా భవాని తెలిపారు. హెల్త్ సూపర్‌వైజర్ మధుసూదనరెడ్డి, ఆరోగ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

- **తిరువూరు:** తిరువూరు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు మంగళవారం ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. యూపీహెచ్‌సీ వైద్యాధికారి రేష్మాబేగం ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని 1 నుంచి 19 సంవత్సరాల లోపు 13, 286 మంది విద్యార్థులకు ఈ మాత్రలు వేశారు. రాజుగూడెం పీహెచ్‌సీ పరిధిలో నులి పురుగుల మందు పంపిణీ చేశారు.
- **మైలవరం:** పిల్లల్లో తరచుగా వచ్చే నులి పురుగుల సమస్య వారి శారీరక ఎదుగుదల, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని డాక్టర్ ప్రియాంక తెలిపారు. మైలవరం మండలం చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వెల్వడం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ఎంపీపీ పాఠశాలలు, ప్రభుత్వ హైస్కూల్స్‌లో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను మంగళవారం పంపిణీ చేశారు. రెడ్డిగూడెంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మందులు పంపిణీ చేశారు.
- **ఆగిరిపల్లి:** అడవినెక్కలం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను వైద్యాధికారి జాస్తి జగన్ మోహన్‌రావు ఆధ్వర్యంలో అందజేశారు.
- **ముసునూరు:** పీహెచ్‌సీల బృందం ఆధ్వర్యంలో పాఠశాలలు, అంగన్‌వాడీల కేంద్రాల్లో చిన్నారులకు నులి పురుగుల నివారణ మందులు వేశారు. పీహెచ్‌సీల వైద్యులు షకీనా ఇవాంజిలిన్, రమ్య, సూపర్‌వైజర్ మురళీమోహన్, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం



ఘటనాస్థలంలో మహిళ మృతదేహం

**ఇబ్రహీంపట్నం:** బూడిద ట్యాంకర్.. బైక్‌ను ఢీకొన్న ఘటనలో ఓ మహిళ మృతి చెందిన ఘటన ఇబ్రహీంపట్నం వద్ద బుడమేరు కాలువ వంతెనపై మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఘటనలో మృతిరాలి కుమారుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. సేకరించిన వివరాల ప్రకారం కొండపల్లి ఏబీ ఎంపేటకు చెందిన పరగటి విజయమ్మ (45) కుమారుడు ప్రవీణ్‌తో కలసి విజయవాడ వెళ్లారు. తిరుగు ప్రయాణంలో ఇబ్రహీంపట్నం బుడమేరు కాలువ వంతెనపైకి చేరుకున్నారు. ఆ సమయంలో బూడిద ట్యాంకర్‌ను టిప్పర్ ఓవర్ టేక్ చేస్తున్న సమయంలో ట్యాంకర్.. బైక్ పైకి దూసుకొచ్చింది. బైక్ కిందపడిపోవడంతో మహిళకు తీవ్రగాయాలు అయ్యాయి. హెల్మెట్ ధరించడంతో కుమారుడు ప్రవీణ్ స్వల్ప గాయాలతో బయట పడ్డారు. 108 సిబ్బంది అక్కడకు చేరుకుని మహిళ మృతి చెందిన విషయం ధ్రువీకరించారు. విజయలక్ష్మి భర్త గతంలోనే మృతి చెందాడు. ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

**మృతురాలి బంధువుల ఆందోళన**

స్థానిక బుడమేరు వంతెన వద్ద బూడిద ట్యాంకర్ ప్రమాదంలో మృతి చెందిన పరగటి విజయమ్మ మృతదేహం వద్దకు చేరుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. ట్యాంకర్.. కూటమి నాయకుడికి చెందినది కావడంతో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వాహన యజమాని, పోలీసుల తీరుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. న్యాయం జరిగే వరకు మృతదేహాన్ని ఇక్కడి నుంచి కదలనీయబోమని భీష్మించారు. అయితే బలవంతంగా పీఎస్‌కు తరలించారు. సమాచారం అందుకున్న ఏసీపీ దుర్గారావు మృతురాలి బంధువులతో చర్చించారు. న్యాయం చేస్తామని హామీ ఇచ్చినా పట్టువీడలేదు. బలవంతంగా మృతదేహాన్ని విజయవాడ పోస్టుమార్టంకు తరలించే సమయంలో వెంబడించి గుంటుపల్లి వద్ద మరోసారి అడ్డుకున్నారు. పోలీసుల బందోబస్తు మధ్య మృతదేహాన్ని విజయవాడ వైద్యశాలకు తరలించారు.

### అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి



**గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం):** గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్‌షాపు రోడ్డు పక్కన కాలువలో అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన ఘటన మంగళవారం జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం స్థానిక అంబేడ్కర్ నగర్‌కు చెందిన పట్టేటి కల్యాణ్(40) భవన నిర్మాణాలకు సెంట్రింగ్ పనులు చేస్తుంటాడు. కల్యాణ్ ఉదయం పని నిమిత్తం వెళ్తూ రోడ్డు పక్కన డ్రెయినేజీ గోడపై కూర్చున్నాడు. అదుపు తప్పి దానిలో పడిపోవడంతో పైకి లేవలేకపోయాడు. మధ్యాహ్నం వరకు పనికి హాజరుకాక పోవడంతో ఆరా తీయగా ఉదయం డ్రైనేజీపై కూర్చుండగా చూసిన వారు అతని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. వారు చూడగా డ్రైనేజీలో మృతి చెంది ఉండటాన్ని గుర్తించారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పల్లెలపై కమ్ముకుంటున్న దుమ్ము

- గడ్డమణుగులోయ ప్రాంతంలో క్రషర్లు, క్వారీలు
- మెటల్ కంకర, డస్టు లారీలతో రేగుతున్న దుమ్ము
- ఊపిరాడక గ్రామస్తుల ఇబ్బందులు



మునగపాడు గ్రామం వద్ద భారీ టిప్పర్ లారీ వెనుక రేగుతున్న దుమ్ము



సున్నంపాడు గ్రామంలో టిప్పర్ లారీ వెనుక రహదారిని కమ్మేసిన దుమ్ము

**జి.కొండూరు:** మండల పరిధి గడ్డమణుగు లోయ ప్రాంతంలోని క్రషర్లు, క్వారీల నుంచి మెటల్ కంకర, వెట్‌మిక్స్, డస్టును రవాణా చేసే భారీ టిప్పర్ లారీల రాకపోకలతో భారీగా దుమ్ము ఎగసిపడి వాహన చోదకులు, గ్రామాలలో ప్రజలు నరకయాతన పడుతున్నారు. ముఖ్యంగా గడ్డమణుగు, చెర్వుమాధవరం, మునగపాడు, సున్నంపాడు, గంగినేని, జి.కొండూరు గ్రామాలలో దుమ్ము సమస్యతో ప్రజలు అల్లాడిపోతున్నారు. భారీ వాహనాలలో కంకర, డస్టు, వెట్ మిక్స్ పరిమితికి మించి లోడు చేయడంతో పాటు వాటిపైన పట్టాలు కూడా కప్పకుండా రవాణా చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల ట్రక్కుల్లో నుంచి జారిన కంకరతో ప్రమాదాలు జరుగుతుండగా డస్టు, వెట్‌మిక్స్ కాలుష్యానికి కారకాలుగా మారుతున్నాయి. ఈ గ్రామాల పరిధిలో రహదారులు సైతం అభివృద్ధికి నోచుకోలేదు. భారీ వాహనాలు మితిమీరిన వేగంతో రాకపోకలు సాగించడంతో దుమ్ము ఎగసి పడుతోంది. ఈ దుమ్ముతో రహదారుల పక్కన ఉన్న వ్యవసాయ క్షేత్రాల్లో పైరులు ఎదుగుదల లోపించి దిగుబడి తగ్గిపోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్వారీలు, క్రషర్ల యజమానులు కనీసం గ్రామాలలోనైనా రహదారులపై వాటరింగ్ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

### ఉధృతంగా ప్రవహిస్తున్న వైరా కట్టలేరు



**వీరులపాడు:** గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో మండలంలోని దాములూరు కూడలి వద్ద వైరా కట్టలేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. కాజ్‌వేపై నుంచి వరద నీరు ప్రవహిస్తున్న సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ రవికుమార్ వరద ఉధృతిని పరిశీలించి వీరులపాడు-నందిగామ మండలాల మధ్య రాకపోకలను నిలుపుదల చేశారు. ప్రజలు రాకపోకలు సాగించకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

### సీనియర్ ఫుట్‌బాల్ విజేత ఎన్టీఆర్ జిల్లా జట్టు

**మైలవరం:** కృష్ణా జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్, లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో కొల్లేరు గ్రూప్ సీనియర్ మెన్ ఫుట్‌బాల్ పోటీలు మైలవరం లకిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ముగిశాయి. కొల్లేరు గ్రూప్ నుంచి ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల జట్లు పాల్గొన్నాయి. లీగ్ పద్ధతిలో జరిగిన పోటీల్లో ఎన్టీఆర్ జిల్లా జట్టు కృష్ణా జిల్లా జట్టుపై 2-0 గోల్స్ తేడాతో గెలిచింది. ఏలూరు జిల్లా జట్టుపై 2-1 గోల్స్ తేడాతో, పశ్చిమ గోదావరి జట్టుపై 4-2 గోల్స్ తేడాతో విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రథమ స్థానంలో నిలిచిన ఎన్టీఆర్ జిల్లా జట్టుకు లకిరెడ్డి బాలిరెడ్డి కాలేజీ డైరెక్టర్ జి. శ్రీనివాసరెడ్డి ద్వారా బహుమతులు అందజేశారు. ఎల్‌బీఆర్‌సీఈ ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ రాజ్‌కుమార్, ఎన్టీఆర్ జిల్లా ఫుట్‌బాల్ సంఘం కోశాధికారి బుజ్జి, కృష్ణా జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి సురేష్, జిల్లా సెక్రటరీ జి. పవన్ పాల్గొన్నారు.

### నరసింహారావుపాలెంలో పారిశుద్ధ్య పనులు

**చాట్రాయి:** నరసింహారావుపాలెం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామంలోని అన్ని కాలనీల్లో మురుగునీటిని తొలగించి బ్లీచింగ్ చల్లారు. సర్పంచ్ విస్సంపల్లి ప్రశాంతి, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

- **ముసునూరు:** గ్రామాల్లో నిత్యం చెత్త తొలగింపు కార్యక్రమాలను అధికారులు, ఉద్యోగులు బాధ్యతగా కొనసాగించాలని జిల్లా పంచాయతీ అధికారి అనూరాధ సూచించారు. పారిశుద్ధ్య పనుల్లో భాగంగా మంగళవారం వేల్పుచర్లలో పరిసరాలను శుభ్రం చేయించారు. డీపీవో చెత్త శుద్ధి కేంద్రాలను తనిఖీ చేసి, పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఎంపీడీఓ బీవీ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ఆయిల్‌పామ్ సాగుకు ప్రోత్సాహం

**విస్సన్నపేట:** రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా అధిక దిగుబడులనిచ్చే ఆయిల్‌పామ్ సాగు చేయాలని, ప్రభుత్వం రైతులకు పలు రాయితీలిస్తోందని ఉద్యాన శాఖ జిల్లా అధికారి బాలాజీ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని కలగరలో ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తహసీల్దారు లక్ష్మీ కల్యాణి, ఉద్యానవన అధికారి నరేంద్రకుమార్ పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ ఉద్యోగుల ధర్నా



ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో వద్ద ధర్నా చేస్తున్న ఉద్యోగులు

**ఇబ్రహీంపట్నం:** సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులు సోమవారం ధర్నా నిర్వహించారు. పంచాయతీరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.బసవలింగేశ్వరరావు మాట్లాడుతూ తక్షణమే పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేసి ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ స్థలాల ప్రైవేటీకరణ జీఓను రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు విడుదల చేయాలని, సంస్థలో నాలుగు కేటగిరీల్లో ఖాళీగా ఉన్న 8 వేల ఉద్యోగాలు భర్తీ చేయాలని, నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లు అమలు చేయాలని, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఈహెచ్ఎస్ స్థానంలోనే పాత వైద్య విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిపో కార్యదర్శి శ్రీనివాసరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న ఏలూరు జిల్లా కన్వీనర్ లోకేశ్వరి

**నూజివీడు:** విద్యార్థుల హక్కులను కాలరాస్తున్న జీఓలను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా బాలికల కన్వీనర్ లోకేశ్వరి డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలోని మదుపల్లి తాతయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. లోకేశ్వరి మాట్లాడుతూ విద్యాసంస్థల్లోకి విద్యార్థి నాయకులు, రాజకీయ పార్టీల నాయకుల ప్రవేశానికి అనుమతి లేదని తీసుకువచ్చిన జీఓ ఎవరి లబ్ధి కోసమని ఆమె ప్రశ్నించారు. తల్లికి వందనం పథకంలో షరతులు పెట్టి చాలా మంది విద్యార్థులకు అందకుండా ప్రభుత్వం చేసిందన్నారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా నేటికీ డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించకపోవడం దారుణమన్నారు. యువగళం పాదయాత్రలో పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీని విద్యాశాఖ మంత్రి లోకేష్ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కో కన్వీనర్ రాజ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు విడుదల చేయాలి



ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

**నూజివీడు:** పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చాట్ల పుల్లారావు డిమాండ్ చేశారు. ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో మంగళవారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పద్మజారాణికి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్ ఇవ్వాలని, ఆసుపత్రి శానిటేషన్‌కు సంబంధించి శుభ్రపరచడానికి కావలసిన మెటీరియల్‌ను రెగ్యులర్‌గా సరఫరా చేయాలని కోరారు. ఏరియా ఆస్పత్రి పారిశుద్ధ్య కార్మికులు వై. పద్మ, రమాదేవి, మణి, సత్యవతి, రషీద, సుందరి, సుమలత, అజయ్, సిమోను, నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ఓట్ల దొంగలతో ప్రజాస్వామ్యం ఖూనీ
### సీపీఐ ఎంఎల్ లిబరేషన్

**చాట్రాయి:** దేశంలో ఓట్ల దొంగలు ఎక్కువయ్యారని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి. హరనాథ్ విమర్శించారు. మంగళవారం జనార్దనవరం గ్రామంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దొడ్డిదారిన అధికారంలోకి రావడానికి ఎన్నికల కమిషన్‌ని జేబు సంస్థగా మార్చుకుని నరేంద్ర మోదీ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారని విమర్శించారు. తొలగించిన ఓటర్ల జాబితాను ఇవ్వాలని ఎన్నికల కమిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం ఆదేశించినా, ఇవ్వాల్సిన అవసరం లేదని ప్రకటించడం నియంతృత్వమేనన్నారు. ఎన్నికల అక్రమాలను ప్రశ్నించిన రాహుల్ గాంధీని డిక్లరేషన్ ఇవ్వాలని కోరడం అప్రజాస్వామికమన్నారు. అక్రమంగా ఓట్లు తొలగించడాన్ని పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేక వాయిదాల పర్వం కొనసాగించడం సిగ్గుచేటన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుదాం, ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం అనే నినాదంతో ఈనెల 15న ఇంటింటా జాతీయ జెండా ఎగుర వేయాలని ఆయన కోరారు. జిల్లా కార్యదర్శి దుర్గం పుల్లారావు, వేమల బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

### రెండు గ్రామాల్లో పొలం పిలుస్తోంది

**ఆగిరిపల్లి:** మండలంలోని 9,952 మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద నగదు జమ అయిందని మండల వ్యవసాయ అధికారి భవాని తెలిపారు. మంగళవారం కనసానపల్లి, అడవి నెక్కలం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మండలంలో అర్హత కలిగిన రైతులకు నగదు జమ కానట్లయితే గ్రామల్లోని రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందికి అర్జీ అందజేయాలన్నారు. వరి సాగుకు సంబంధించి రైతులకు పలు సూచనలు చేశారు.

### ఎఫ్ఏ 1 పరీక్షల పరిశీలన

**చాట్రాయి:** చనుబండ జెడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తున్న ఎఫ్ఏ 1 పరీక్షలను మంగళవారం ఎంఈఓ 2 బ్రహ్మాచారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో విద్యార్థులు ఈ పరీక్షలను పేపర్లపై రాసేవారని, ఇపుడు బుక్‌లెట్‌లో రాస్తారని చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎం రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### రంగనాథన్‌కు నివాళి



**తిరువూరు:** గ్రంథాలయోద్యమ ప్రముఖుల్లో ఒకరైన ఎస్ఆర్ రంగనాథన్ జయంతి కార్యక్రమం తిరువూరు, గంపలగూడెం మండలం పెనుగొలను శాఖా గ్రంథాలయాల్లో మంగళవారం జరిగింది. తిరువూరు గ్రేడ్–1 శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ పద్మావతి, పాఠకులు రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పెనుగొలను గ్రంథాలయంలో లైబ్రేరియన్ శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు రంగనాథన్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రంథాలయ శాస్త్ర ప్రాధాన్యతను వక్తలు వివరించారు.

### జోనల్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు జెడ్పీ విద్యార్థి ఎంపిక



**మూలపాడు(ఇబ్రహీంపట్నం):** జోనల్ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు మూలపాడు జెడ్పీ పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి పి.సుధీర్ ఎంపికయ్యాడని పాఠశాల హెచ్ఎం డేవిడ్ రాక్‌ఫెల్లర్ తెలిపారు. పాఠశాలలో జోనల్ స్థాయికి ఎంపికైన సుధీర్‌ను మంగళవారం అభినందించారు. ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 11న విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జోనల్ స్థాయి పోటీకి ఎంపికయ్యాడని హెచ్ఎం పేర్కొన్నారు. విద్యార్థి సుధీర్‌ను హెచ్ఎంతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు వహీదా బేగం, సీహెచ్ శ్రీనివాసరావు, పెరెంట్స్ కమిటీ సభ్యులు అభినందించారు.

### తిరంగా ర్యాలీ



**గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్‌షాపులో మంగళవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. వ్యాగన్ వర్క్‌షాపు చీఫ్ మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన బైక్ ర్యాలీలో సుమారు 300 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. వాహనాలకు త్రివర్ణ పతాకాలు కట్టుకుని దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, పోటీలు నిర్వహించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. డబ్ల్యూపీఓ అనురుధ్, డెప్యూటీ సీఎంఈ నాయక్, వివిధ యూనియన్ల నాయకులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

### యోగాలో విద్యార్థుల సత్తా



**ఆగిరిపల్లి:** తోటపల్లి హీల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఏలూరులోని ప్రేమాలయం వృద్ధాశ్రమంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసన పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు సాధించారని హీల్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని వై. లతా చౌదరి తెలిపారు. హీల్ సంస్థ సీఈఓ కూరపాటి అజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ మిక్కిలినేని హరీష్, యోగా కోచ్ గోపి విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు.

### సైబర్ నేరాలపై అప్రమత్తం



**చాట్రాయి:** సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నూజివీడు సీఐ కె రామకృష్ణ సూచించారు. మంగళవారం చాట్రాయి వికాస్ కాలేజీలో సైబర్ నేరాల నిర్మూలనపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన మనిషి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, బాల్య వివాహాలు చేయకూడదని సూచించారు. ఎస్ఐ డి. రామకృష్ణ, కాలేజీ ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### హనుమాన్ చాలీసా పారాయణం

**తిరువూరు:** స్థానిక జగన్నాథపురం కాలనీలోని పాటిమీద దాసాంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం హనుమాన్ చాలీసా 108 సార్లు పారాయణం చేశారు. ఆలయ అర్చకులు మరింగంటి పార్థసారథాచార్యులు, స్థానాచార్యులు విశల్ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పఠించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త వెల్లంకి సురేంద్రబాబు పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం

- కూటమి ప్రభుత్వంపై స్వామిదాసు విమర్శ
- తిరువూరు మండలం జీకొత్తూరులో బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ



జీకొత్తూరులో క్యూఆర్‌కోడ్ ఆవిష్కరిస్తున్న స్వామిదాసు, నాయకులు

**తిరువూరురూరల్:** తొలి ఏడాది కూటమి పాలనలో అభివృద్ధి జరగకపోగా వేల కోట్ల అప్పులు మాత్రం మిగిలాయని, ప్రజలకిచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కిందని వైఎస్సార్ సీపీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు విమర్శించారు. తిరువూరు మండలం జీకొత్తూరు, గానుగపాడు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. స్వామిదాసు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల అమలులో విఫలమైన కూటమి ప్రభుత్వం మిగిలిన 143 హామీలను గురించి పూర్తిగా మరచిపోయారని, ఎన్నికల సమయంలో కూటమి నేతలు ఇంటింటికీ తిరిగి ఇచ్చిన బాండ్లు చిత్తు కాగితాలుగా మిగిలాయని ధ్వజమెత్తారు. నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి తదితర పథకాలు అమలు చేయకుండా వాయిదాలు వేస్తున్నారని, ప్రజలు ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నించే రోజు వస్తుందన్నారు. కూటమి మోసాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ తిరువూరు మండల అధ్యక్షుడు తాళ్లూరి నవీన్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి, పార్టీ నాయకులు సీతారామయ్య, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అల్‌బెండాజోల్‌తో నులి పురుగుల నివారణ



నూజివీడులో మాత్రలు వేస్తున్న డెప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీనారాయణ



చాటపల్లిలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందు వేస్తున్న ఆరోగ్య సిబ్బంది



తిరువూరులో ఆల్‌బెండజోల్ మందు వేస్తున్న వైద్యాధికారి

**నూజివీడు:** నులిపురుగుల నివారణ మాత్రలను వేసుకోవడం ద్వారా పిల్లల్లో రక్తహీనత లేకుండా చేయవచ్చని నూజివీడు డెప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఆర్. లక్ష్మీనారాయణ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా పట్టణంలోని ఎస్ఆర్ఆర్ హైస్కూల్‌లో, జెడ్పీ బాలికల హైస్కూల్ ప్లస్, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం విద్యార్థులకు, పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలను వేశారు. కోనేరుపేట యూపీహెచ్‌సీ వైద్యురాలు సాయిసుధ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. గొల్లపల్లి పీహెచ్‌సీ పరిధిలోని గొల్లపల్లి హైస్కూల్‌లో నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని డాక్టర్ ఆర్. లక్ష్మీనారాయణ ప్రారంభించి మాట్లాడారు.

**నులిపురుగుల నివారణ మందు పంపిణీ**

**మైలవరం:** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మైలవరంలోని పాఠశాలల్లో నులి పురుగుల నివారణ మందును ఆశా వర్కర్స్ మంగళవారం పంపిణీ చేశారు. చంద్రాల వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది పాఠశాలల విద్యార్థులు, అంగన్‌వాడీ చిన్నారులకు నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ టాబ్లెట్లను పంపిణీ చేశారు. వైద్యాధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

**తిరువూరురూరల్:** చౌటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని పాఠశాలల్లో మంగళవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. 30 పాఠశాలలు, 26 అంగన్‌వాడీ కేంద్రాల్లో 2,269 మంది పిల్లలకు ఈ మాత్రలను పంపిణీ చేశామని పీహెచ్‌సీ వైద్యాధికారి కనకదుర్గా భవాని తెలిపారు. హెల్త్ సూపర్‌వైజర్ మధుసూదనరెడ్డి, ఆరోగ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

- **తిరువూరు:** తిరువూరు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు మంగళవారం ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. యూపీహెచ్‌సీ వైద్యాధికారి రేష్మాబేగం ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని 1 నుంచి 19 సంవత్సరాల లోపు 13, 286 మంది విద్యార్థులకు ఈ మాత్రలు వేశారు. రాజుగూడెం పీహెచ్‌సీ పరిధిలో నులి పురుగుల మందు పంపిణీ చేశారు.
- **మైలవరం:** పిల్లల్లో తరచుగా వచ్చే నులి పురుగుల సమస్య వారి శారీరక ఎదుగుదల, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని డాక్టర్ ప్రియాంక తెలిపారు. మైలవరం మండలం చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వెల్వడం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ఎంపీపీ పాఠశాలలు, ప్రభుత్వ హైస్కూల్స్‌లో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను మంగళవారం పంపిణీ చేశారు. రెడ్డిగూడెంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మందులు పంపిణీ చేశారు.
- **ఆగిరిపల్లి:** అడవినెక్కలం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను వైద్యాధికారి జాస్తి జగన్ మోహన్‌రావు ఆధ్వర్యంలో అందజేశారు.
- **ముసునూరు:** పీహెచ్‌సీల బృందం ఆధ్వర్యంలో పాఠశాలలు, అంగన్‌వాడీల కేంద్రాల్లో చిన్నారులకు నులి పురుగుల నివారణ మందులు వేశారు. పీహెచ్‌సీల వైద్యులు షకీనా ఇవాంజిలిన్, రమ్య, సూపర్‌వైజర్ మురళీమోహన్, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం



ఘటనాస్థలంలో మహిళ మృతదేహం

**ఇబ్రహీంపట్నం:** బూడిద ట్యాంకర్.. బైక్‌ను ఢీకొన్న ఘటనలో ఓ మహిళ మృతి చెందిన ఘటన ఇబ్రహీంపట్నం వద్ద బుడమేరు కాలువ వంతెనపై మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఘటనలో మృతిరాలి కుమారుడు స్వల్ప గాయాలతో బయట పడ్డాడు. సేకరించిన వివరాల ప్రకారం.. కొండపల్లి ఏబీఎం పేటకు చెందిన పరగటి విజయమ్మ (45) కుమారుడు ప్రవీణ్‌తో కలిసి విజయవాడ వెళ్లారు. తిరుగు ప్రయాణంలో ఇబ్రహీంపట్నం బుడమేరు కాలువ వంతెనపైకి చేరుకున్నారు. ఆ సమయంలో బూడిద ట్యాంకర్‌ను టిప్పర్ ఓవర్ టేక్ చేస్తున్న సమయంలో ట్యాంకర్.. బైక్ పైకి దూసుకొచ్చింది. బైక్ కిందపడిపోవడంతో మహిళకు తీవ్రగాయాలు అయ్యాయి. హెల్మెట్ ధరించడంతో కుమారుడు ప్రవీణ్ స్వల్ప గాయాలతో బయట పడ్డారు. 108 సిబ్బంది అక్కడకు చేరుకుని మహిళ మృతి చెందిన విషయం ధ్రువీకరించారు. విజయలక్ష్మి భర్త గతంలోనే మృతి చెందాడు. ఆమె మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

**మృతురాలి బంధువుల ఆందోళన**

స్థానిక బుడమేరు వంతెన వద్ద బూడిద ట్యాంకర్ ప్రమాదంలో మృతి చెందిన పరగటి విజయమ్మ మృతదేహం వద్దకు చేరుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. ట్యాంకర్.. కూటమి నాయకుడికి చెందినది కావడంతో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వాహన యజమాని, పోలీసుల తీరుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. న్యాయం జరిగే వరకు మృతదేహాన్ని ఇక్కడి నుంచి కదలనీయబోమని భీష్మించారు. అయితే బలవంతంగా పీఎస్‌కు తరలించారు. సమాచారం అందుకున్న ఏసీపీ దుర్గారావు మృతురాలి బంధువులతో చర్చించారు. న్యాయం చేస్తామని హామీ ఇచ్చినా పట్టువీడలేదు. బలవంతంగా మృతదేహాన్ని విజయవాడ పోస్ట్‌మార్టంకు తరలించే సమయంలో వెంబడించి గుంటుపల్లి వద్ద మరోసారి అడ్డుకున్నారు. పోలీసుల బందోబస్తు మధ్య మృతదేహాన్ని విజయవాడ వైద్యశాలకు తరలించారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి




**గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం):** గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్‌షాపు రోడ్డు పక్కన కాలువలో అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన ఘటన మంగళవారం జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం స్థానిక అంబేడ్కర్ నగర్‌కు చెందిన పట్టేటి కల్యాణ్(40) భవన నిర్మాణాలకు సెంట్రింగ్ పనులు చేస్తుంటాడు. కల్యాణ్ ఉదయం పని నిమిత్తం వెళ్తా రోడ్డు పక్కన డ్రెయినేజీ గోడపై కూర్చున్నాడు. అదుపు తప్పి దానిలో పడిపోవడంతో పైకి లేవలేకపోయాడు. మధ్యాహ్నం వరకు పనికి హాజరుకాక పోవడంతో ఆరా తీయగా ఉదయం డ్రైనేజీపై కూర్చుండగా చూసిన వారు అతని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. వారు చూడగా డ్రైనేజీలో మృతి చెంది ఉండటాన్ని గుర్తించారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టానికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పల్లెలపై కమ్ముకుంటున్న దుమ్ము

- గడ్డమణుగులోయ ప్రాంతంలో క్రషర్లు, క్వారీలు
- మెటల్ కంకర, డస్టు లారీలతో రేగుతున్న దుమ్ము
- ఊపిరాడక గ్రామస్తుల ఇబ్బందులు



మునగపాడు గ్రామం వద్ద భారీ టిప్పర్ లారీ వెనుక రేగుతున్న దుమ్ము



సున్నంపాడు గ్రామంలో టిప్పర్ లారీ వెనుక రహదారిని కమ్మేసిన దుమ్ము

**జి.కొండూరు:** మండల పరిధి గడ్డమణుగు లోయ ప్రాంతంలోని క్రషర్లు, క్వారీల నుంచి మెటల్ కంకర, వెట్‌మిక్స్, డస్టును రవాణా చేసే భారీ టిప్పర్ లారీల రాకపోకలతో భారీగా దుమ్ము ఎగసిపడి వాహన చోదకులు, గ్రామాలలో ప్రజలు నరకయాతన పడుతున్నారు. ముఖ్యంగా గడ్డమణుగు, చెర్వుమాధవరం, మునగపాడు, సున్నంపాడు, గంగినేని, జి.కొండూరు గ్రామాలలో దుమ్ము సమస్యతో ప్రజలు అల్లాడిపోతున్నారు. భారీ వాహనాలలో కంకర, డస్టు, వెట్‌మిక్స్ పరిమితికి మించి లోడు చేయడంతో పాటు వాటిపైన పట్టాలు కూడా కప్పకుండా రవాణా చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల ట్రక్కులో నుంచి జారిన కంకరతో ప్రమాదాలు జరుగుతుండగా డస్టు, వెట్‌మిక్స్ కాలుష్యానికి కారకాలుగా మారుతున్నాయి. ఈ గ్రామాల పరిధిలో రహదారులు సైతం అభివృద్ధికి నోచుకోలేదు. భారీ వాహనాలు మితిమీరిన వేగంతో రాకపోకలు సాగించడంతో దుమ్ము ఎగసి పడుతోంది. ఈ దుమ్ముతో రహదారుల పక్కన ఉన్న వ్యవసాయ క్షేత్రాల్లో పైరులు ఎదుగుదల లోపించి దిగుబడి తగ్గిపోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్వారీలు, క్రషర్ల యజమానులు కనీసం గ్రామాలలోనైనా రహదారులపై వాటరింగ్ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

### ఆయిల్‌పామ్ సాగుకు ప్రోత్సాహం

**విస్సన్నపేట:** రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా అధిక దిగుబడులనిచ్చే ఆయిల్‌పామ్ సాగు చేయాలని, ప్రభుత్వం రైతులకు పలు రాయితీలిస్తోందని ఉద్యాన శాఖ జిల్లా అధికారి బాలాజీ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని కలగరలో ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తహసీల్దారు లక్ష్మీ కల్యాణి, ఉద్యానవన అధికారి నరేంద్రకుమార్ పాల్గొన్నారు.

### ఎఫ్ఏ 1 పరీక్షల పరిశీలన

**చాట్రాయి:** చనుబండ జెడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తున్న ఎఫ్ఏ 1 పరీక్షలను మంగళవారం ఎంఈఓ 2 బ్రహ్మాచారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో విద్యార్థులు ఈ పరీక్షలను పేపర్లపై రాసేవారని, ఇపుడు బుక్‌లెట్‌లో రాస్తారని చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎం రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

### ఓట్ల దొంగలతో ప్రజాస్వామ్యం ఖూనీ

**సీపీఐ ఎంఎల్ లిబరేషన్**

**చాట్రాయి:** దేశంలో ఓట్ల దొంగలు ఎక్కువయ్యారని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి. హరనాథ్ విమర్శించారు. మంగళవారం జనార్దనవరం గ్రామంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దొడ్డిదారిన అధికారంలోకి రావడానికి ఎన్నికల కమిషన్‌ని జేబు సంస్థగా మార్చుకుని నరేంద్ర మోదీ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారని విమర్శించారు. తొలగించిన ఓటర్ల జాబితాను ఇవ్వాలని ఎన్నికల కమిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం ఆదేశించినా, ఇవ్వాల్సిన అవసరం లేదని ప్రకటించడం నియంతృత్వమేనన్నారు. ఎన్నికల అక్రమాలను ప్రశ్నించిన రాహుల్ గాంధీని డిక్లరేషన్ ఇవ్వాలని కోరడం అప్రజాస్వామికమన్నారు. అక్రమంగా ఓట్లు తొలగించడాన్ని పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేక వాయిదాల పర్వం కొనసాగించడం సిగ్గుచేటన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుదాం, ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం అనే నినాదంతో ఈనెల 15న ఇంటింటా జాతీయ జెండా ఎగుర వేయాలని ఆయన కోరారు. జిల్లా కార్యదర్శి దుర్గం పుల్లారావు, వేమల బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ ఉద్యోగుల ధర్నా



ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో వద్ద ధర్నా చేస్తున్న ఉద్యోగులు

**ఇబ్రహీంపట్నం:** సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులు సోమవారం ధర్నా నిర్వహించారు. పంచాయతీరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.బసవలింగేశ్వరరావు మాట్లాడుతూ తక్షణమే పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేసి ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ స్థలాల ప్రైవేటీకరణ జీఓను రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు విడుదల చేయాలని, సంస్థలో నాలుగు కేటగిరీల్లో ఖాళీగా ఉన్న 8 వేల ఉద్యోగాలు భర్తీ చేయాలని, నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లు అమలు చేయాలని, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఈహెచ్ఎస్ స్థానంలోనే పాత వైద్య విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిపో కార్యదర్శి శ్రీనివాసరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న ఏలూరు జిల్లా కన్వీనర్ లోకేశ్వరి

**నూజివీడు:** విద్యార్థుల హక్కులను కాలరాస్తున్న జీఓలను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా బాలికల కన్వీనర్ లోకేశ్వరి డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలోని మడుపల్లి తాతయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. లోకేశ్వరి మాట్లాడుతూ విద్యాసంస్థల్లోకి విద్యార్థి నాయకులు, రాజకీయ పార్టీల నాయకుల ప్రవేశానికి అనుమతి లేదని తీసుకువచ్చిన జీఓ ఎవరి లబ్ధి కోసమని ఆమె ప్రశ్నించారు. తల్లికి వందనం పథకంలో షరతులు పెట్టి చాలా మంది విద్యార్థులకు అందకుండా ప్రభుత్వం చేసిందన్నారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా నేటికీ డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించకపోవడం దారుణమన్నారు. యువగళం పాదయాత్రలో పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీని విద్యాశాఖ మంత్రి లోకేష్ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కో కన్వీనర్ రాజ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు విడుదల చేయాలి



ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

**నూజివీడు:** పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చాట్ల పుల్లారావు డిమాండ్ చేశారు. ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో మంగళవారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పద్మజారాణికి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్ ఇవ్వాలని, ఆసుపత్రి శానిటేషన్‌కు సంబంధించి శుభ్రపరచడానికి కావలసిన మెటీరియల్‌ను రెగ్యులర్‌గా సరఫరా చేయాలని కోరారు. ఏరియా ఆస్పత్రి పారిశుద్ధ్య కార్మికులు వై. పద్మ, రమాదేవి, మణి, సత్యవతి, రషీద, సుందరి, సుమలత, అజయ్, సిమోను, నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ ఫుట్‌బాల్ విజేత ఎన్టీఆర్ జిల్లా జట్టు

**మైలవరం:** కృష్ణా జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్, లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో కొల్లేరు గ్రూప్ సీనియర్ మెన్ ఫుట్‌బాల్ పోటీలు మైలవరం లకిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ముగిశాయి. కొల్లేరు గ్రూప్ నుంచి ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల జట్లు పాల్గొన్నాయి. లీగ్ పద్ధతిలో జరిగిన పోటీల్లో ఎన్టీఆర్ జిల్లా జట్టు కృష్ణా జిల్లా జట్టుపై 2–0 గోల్స్ తేడాతో గెలిచింది. ఏలూరు జిల్లా జట్టుపై 2–1 గోల్స్ తేడాతో, పశ్చిమ గోదావరి జట్టుపై 4–2 గోల్స్ తేడాతో విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రథమ స్థానంలో నిలిచిన ఎన్టీఆర్ జిల్లా జట్టుకు లకిరెడ్డి బాలిరెడ్డి కాలేజీ డైరెక్టర్ జి. శ్రీనివాసరెడ్డి ద్వారా బహుమతులు అందజేశారు. ఎల్‌బీఆర్‌సీఈ ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ రాజ్‌కుమార్, ఎన్టీఆర్ జిల్లా ఫుట్‌బాల్ సంఘం కోశాధికారి బుజ్జి, కృష్ణా జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి సురేష్, జిల్లా సెక్రటరీ జి. పవన్ పాల్గొన్నారు.

## నరసింహారావుపాలెంలో పారిశుద్ధ్య పనులు

**చాట్రాయి:** నరసింహారావుపాలెం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామంలోని అన్ని కాలనీల్లో మురుగునీటిని తొలగించి బ్లీచింగ్ చల్లారు. సర్పంచ్ విస్సంపల్లి ప్రశాంతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

- **ముసునూరు:** గ్రామాల్లో నిత్యం చెత్త తొలగింపు కార్యక్రమాలను అధికారులు, ఉద్యోగులు బాధ్యతగా కొనసాగించాలని జిల్లా పంచాయతీ అధికారి అనూరాధ సూచించారు. పారిశుద్ధ్య పనుల్లో భాగంగా మంగళవారం వేల్పుచర్లలో పరిసరాలను శుభ్రం చేయించారు. డీపీవో చెత్త శుద్ధి కేంద్రాలను తనిఖీ చేసి, పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఎంపీడీఓ బీఏ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.